మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నాణ్యమైన పత్తి , వరి విత్తనాలు

డీలర్ల దగ్గర అందుబాటులో ఉండాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: వర్షాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరి విత్తనాలుడీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్ర వారం కొత్తకోట మండల కేంద్రంలోని మన గ్రోమోర్, ఆత్మ కూరు మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఆత్మకూరు మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవ కేంద్రం, జై కిసాన్ దుకాణాలను కలెక్టర్ దుకాణాల్లో విత్తనాలు,ఎరువుల నిల్వలు ,అమ్ముడు అయాన వాటి రికార్డులను పరిశీలించారు. ఎక్కు వగా ఏ బ్రాండ్ విత్తనాలకు డిమాండ్ ఉంది అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వర్షాకాలం పత్తి సాగుకు సరిపడా నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా , అందులో ఇప్పటివరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 08545 233525 కి కాల్ చేయమని సూచించారు కంట్రోల్ రూమ్ లో స్టాక్ పోసి

విత్తనాల డీలర్ల దగ్గర మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

షన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడా లని జిల్లా అధికారులకు సూచించారు. విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చేటోచేసుకోకుండా మండ లాల వారీగా తనిఖీ వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికా రులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీ లు చేసి నాసిరకం విత్తనాలు అమ్మే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్ముకూడదని అన్నారు. ఇకపోతే ఫర్టిలైజర్స్‌కు సంబంధించి కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో మరమ్మత్తుల పరిశీలన ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని వడ్డెగేరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , జెడ్పి హెచ్ఎస్ ఉర్దూ పాఠశాల ను సందర్శించారు. బడుల్లో మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకుడదని తెలిపారు. తాగునీటి వసతి, వంటగది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్, కొత్తకోట ఏడిఏ దామోదర్ , ఆత్మకూరు తహసీల్దార్ రాజు, ఎంఈఓ భాస్కర్, ఎం.పి.ఓ నర్సింగ్ రావు, ఎం.పొ.డి.ఓ సుజాత , ఏ.ఈ.ఓ మహేశ్వరి , ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా నిలువ చేసుకోవాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

గద్వాల ప్రతినిధి ,మే 31 ప్రభాతవార: రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా నిలువ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ గద్వాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఏఈఓ లు నుంచి అనుమతి పొందిన రైతుల కు నిబంధనల ప్రకారం ఏ మేరకు విత్తనాలు, ఎరు వులు సబ్సిడీకి విక్రయిస్తారని అడిగారు. ప్రైవేట్లు డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. గద్వాల పిఎసి ఎస్ కార్యదర్శి వెంక టేశ్వర రెడ్డి స్పందిసూ తెలంగాణ సేట్ సీడ్స్, నేష నల్ సీడ్స్ కార్పోరేషన్, హాకా ద్వారా కావాల్సిన విత్తనాలు, ఎరువులు తెప్పి స్తున్నట్లు చేప్పారు. మరో 15 రోజుల్లో రైతుల నుంచి ఎక్కువగా ప్యాడి విత్తనాల డిమాండ్ ఉంటుందని ఇందుకు అనుగుణం గా స్టాక్ తెప్పిస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ గద్వాల పాత బస్టాండ్‌లోని ఒక సీడ్స్, పెస్టి సైడ్స్ దుకాణంలో అమ్ముతున్న విత్తనాలు, ఎరువు లను తనిఖీ చేశారు. స్టాక్, ఇన్ వాయిస్ రిజిస్టర్లను, రైతులకు ఇచ్చే బిల్లులను, దుకాణంలో లైసెన్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ బోర్డులోని వివరాలను

దుకాణంలో ఉన్న స్టాక్ తో సరిపో తుందా లేదా తరచూ తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువగా ఏ రకం విత్త నాలను కోనుగోలు చేస్తారని దుకాణం యజమానిని అడిగారు. వివిధ విత్తన ప్యాకెట్ల పై నిబంధనాల ప్రకారం అన్ని వివరాలు నమోదు చేశారో, లేదో పరిశీలించారు. నకిలీ విత్తనాల కార ణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సి న బాధ్యత అధికారులే కాక డీలర్లపై కూడా ఉందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల షాపులలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సంతోష్

2024 విద్యా సంవత్సరంలో శత శాతం విద్యార్థుల నమోదు జరగాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఏ ఒక్క బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా ప్రతి ఒక్కరికీ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి లోని సమావేశ మందిరంలో బడిబాట కార్యక్రమం సన్నద్ధత పై సమీక్ష నిర్వ హించారు. ఈ సంర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, ఎలాంటి భేదభావం లేకుండా చదువుకునే హక్కు ప్రతి ఒక్క పిల్లలకు కల్పించడం జరిగిందన్నారు. పేదరికం , నిరక్షరాస్యత, ప్రత్యేక పరిస్థితుల ప్రభావం వల్ల కొంత మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా చదువుకు దూరం అవుతారని, ఎలాంటి వాట ిని గుర్తించి పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలన్నారు. కొంత మంది తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థోమత లేకున్నా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అప్పులు చేసి ప్రైవేట్ పాఠ శాలలకు పంపిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాణ్యమైన విద్య పై వారికి అవగాహన కల్పించాలని తెలిపారుజ బడిబాట కార్యక్రమం జూన్, 3 నుండి 19 వరకు నిర్వ హించడం జరుగుతుందని షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలను

విద్యాశాఖ ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం జరిగిందని దీనికి తోడు ప్రభుత్వ పాఠశా లల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే అధి కంగా నమోదు చేయించాలనని తెలిపారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం జూన్ 3 నుండి 19 వరకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ , విద్యా ర్థులను గుర్తించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ ప్రోగ్రాం ద్వారా సాధించిన ప్రగతిని గ్రామాల్లో వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీ , మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అందరూ గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలని సూచించారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదిగెం దుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ సంచిత్ గంగ్వార్ ,జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, యం.ఈ.ఒ లు మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓలు, కలస్టర్ హెడ్మాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో విస్తృత తనిఖీలు

● మొన్న జడ్చర్ల, నిన్న పుల్లూరు టోల్ గేట్..
● గద్వాల్ జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద తనిఖీలు
● 18క్వింటాళ్ల పత్త విత్తనాల పట్టివేత

పుల్లూరు టోల్‌గేట్ వద్ద పట్టుబడ్డ విత్తనాలకు ఏవో ఆధ్వర్యంలో పంచనామా నిర్వహిస్తున్న సీఐ రవిబాబు

మహబూబ్‌నగర్ బ్యూరో,అలంపూర్ మే31 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో వ్యవసాయ, పోలీస్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర సరిహద్దు ల్లో గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక బృందతోపాటు ప్రతి మండలానికి ఒక ఎస్సై, మండల వ్యవసాయ అధికారితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈక్రమంలో శుక్రవారం ఎలాంటి అనుమతులు రసీదులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న లూజ్ పత్తి విత్తనాలను జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి పోలీసులు గురువారం అర్ధరాత్రి 11గంటల సమ యంలో పట్టుకున్నారు.అందుకు సంబంధించి సీఐ రవిబాబు తెలిపిన వివరాల ప్రకరం.. పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్ల నుండి తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కి వాహనంలో అక్రమంగా తరలి స్తున్న లూజ్ 18క్వింటాళ్ల పత్తి విత్తనాలు పట్టుబడినట్లు సీఐ తెలిపారు. దాదాపు వాటి విలువ రూ.9 లక్షలు వరకు ఉండొచ్చని తెలిపారు. డ్రైవర్ కోటేశ్వరరావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు. అనంతరం ఏవో సురేఖ ఆధ్వర్యంలో పంచ నామా నిర్వహించినట్లు సీఐ తెలిపారు. అయితే ఈ పత్తి విత్తనాల వెనక ఉన్న ప్రధాన సూత్రదారులు ఎవరెవరు ఉన్నారు. అన్న దానిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐరవిబాబు తెలిపారు.ఈ తనిఖీల్లో ఏఎస్సై సుబ్బారెడ్డి పోలిసు సిబ్బంది పాల్గొన్నారు. అయిజ పట్టణంలో సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహిం చారు. వానకాలం ప్రారంభం కావడంతో మిరప, పత్తి, కంది విత్తనాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే కఠిన చర్యలు తీసుకుం టామని అలంపూర్ తాలూకా టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు, నాగేశ్వరరావు హెచ్చరించారు.

అయిజలో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు

కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

అధికారులకు సూచనలు చేస్తున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే31 ప్రభాతవార్త: ఎన్నికల నిబంధనల ను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారద ర్శకంగా, సజావుగా నిర్వహిం చాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచిం చారు. నెలికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో జూన్ 4న చేపట్టనున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకొని కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వ హించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పిం చారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలనే అంశాలపై సంబంధిత అధికారు లు, సిబ్బందికి వేర్వురుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగం కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఓట్ల లెక్కింపు పక్కగా నిర్వహించేలా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారిగా టేబుల్స్‌ను కేటాయించడం జరుగుతుంద న్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్‌కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుల్స్, కల్వకుర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ నియోజకవర్గాలకు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ఈవీఎంల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్త గా లెక్కిస్తూ ప్రతి రౌండ్‌కు ఏజెంట్ల సంతకాలు తీసుకో వాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమ యంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యదాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటా యని, సిబ్బందికి అల్పాహారం, భోజనాల కోస కూడా తగిన ఏర్పా ట్లు చేశామని అన్నారు.మైక్రో అబ్జర్వర్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల న్నారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా పక్కగా నిబంధన లను పాటిస్తూ పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వరిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి, డిప్యూటీ సీఎం గోపాల్‌నాయక్, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే తదితరులు ఉన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో నాటు క్రీడల్లో రాణించి గద్వాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమండిప జేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గద్వాల ఇండోర్ మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అద నపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చవని తెల పారు. జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 10 కేంద్రాల్లో ఈ

క్రీడాకారుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

శిబిరం ద్వారా 650 మంది జౌత్సాహిక క్రీడాకారులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతో వారు నిరంతరం సాధన చేస్తూ వివిధ టోర్న మెంట్ లో పాల్గొని ప్రతిభ చాటలని ఆకాంక్షించారు. కబడ్డీ, ఫుట్బా ల్, అథ్లెటిక్స్‌లో ఇప్పటికే పలువురు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీ య స్థాయిలో రాణించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ముదుకెళ్లా లని పిలుపునిచ్చారు. ఆయా క్రీడల్లో శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరంవివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేవారు. ఈ కార్యక్ర మంలోజిల్లా యువజన,క్రీడల అధికారి బిఎస్ ఆనంద్, ఎస్.జిఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, శిక్షకులు కృష్ణయ్య, నరసింహారాజు, శ్రీహరి, విజయ్,రజనీకాంత్,సతీష్ పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు

షెడ్యూల్ విడుదల

మహబూబ్‌నగర్ బ్యూరో మే31 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా లోని ఎనిమిది 08, మత్స్యసహకార సంఘాలకు, ఒక కోఆపరేటి వ్ అర్బన్ బ్యాంకు కు, ఒక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు రాష్ట్ర కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ ఎన్నికలు నిర్వహిం చనున్నట్లు జిల్లా సహకార అధికారిణి, జాయింట్ రిజిస్ట్రార్ ఏ.పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పైన పేర్కొన్న జూన్ 6వ తేది నుండి జూన్ 28 తేది లోపు ఎన్నిక పూర్తి చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు ఆమె తెలి పారు. వివిధ సహకార సంఘాలు ఎన్నికల ప్రతిపాదనలకు సంబం ధించి విధి నిర్వహణలో ఉన్న సంఘపాలక వర్గాలు పర్సన్ ఇంచార్జి కమిటీలు అధికారిక పరిపాలకుడు అడహక్ కమిటీ సంఘానికి ఎన్నికలు జరిపించాలని కమిటీ యొక్క పదవికాలం ముగియుటకు కనీసం 60 రోజుల ముందు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటికి ప్రతి పాదనలు సమర్పించవలెనని ఆమె తెలిపారు. ఇట్టి సహకార సంఘాల ఎన్నికల ప్రతిపాదనలుసంబంధిత శాఖ ద్వారా గానిలేదా జిల్లా సహకార అధికారి ద్వారాగాని రాష్ట్ర సహకార ఎన్ని కల అథారిటీ తెలంగాణ, హైదరాబాద్ కి ప్రతిపాదనలు పంపవల సిందిగా ఈ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ

చివరి రోజు పరీక్షలకు 335 మంది గైర్హాజరు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శుక్ర వారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టు లకు గాను పరీక్ష నిర్వహించబడింది. 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవ త్సరం మొత్తం 3335 మంది విద్యార్థులకు గాను 3117 మంది హాజం ్యారు.218 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో మొత్తం ప్రథమ సంవత్సరం 2904 జనరల్, 213 ఒకేషనల్ విద్యా ర్థులున్నారు. రెండవ సంవత్సరం మొత్తం 1265 మంది విద్యార్థులకు గాను 1148 మంది హాజరయ్యారు. 117 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. హాజరైన వారిలో మొత్తం ద్వితీయ సంవత్సరం 1038 జనరల్ 110 ఒకేషనల్ విద్యార్థులున్నారు. చివరి రోజు డీఈసీ బృందం బాలానగర్, స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల కేంద్రాలను సందర్శిం చి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎటు వంటి లోటుపాట్లు లేకుం డా సూచనలు చేశారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30గం.ల నుండి 5.30 వరకు నిర్వహించారు. పరీక్షల చివరి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందో బస్తు కోసం ఏర్పాటు చేశారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాన పరీక్షలు ప్రశాం తంగా ముగిసినట్లు తెలియజేశారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు,అడిషనల్ సిఎస్, డిపార్టుమెంటల్ అధికారు లు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్, కార్యాలయ సిబ్బంది సందీప్, సాదిక్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులుగా జర్పుల శ్రీనునాయక్

కల్వకుర్తి, మే 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన జర్పుల శ్రీను నాయక్ 2017 నుంచి భారత విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యూఐ సంఘంలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. విద్యార్థి సమస్యలపై శ్రీనునాయక్ చేసిన పోరాటాలను గుర్తించి తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులుగా జర్పుల శ్రీనునాయక్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జర్పుల శ్రీనునాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గిరిజన ప్రాంతానికి చెందిన జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బల్మూర్ వెంకట్‌ను శాలువాతో సన్మానించారు.

నిఖా వేడుకలలో హాజరైన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో పెళ్లి కుమారుడు ఇంటిదగ్గర వెళ్లి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మల్దకల్ మండలం పరిధిలోని పాల్వాయి గ్రామంలో జరిగిన వివాహం నిఖా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు, అజయ్, సాయి శ్యామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీడ్స్‌దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీ

మల్దకల్ మే 31 ప్రభాతవార్త: మల్దకాల్ పట్టణంలోని సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ సభ్యులు జె జనార్ధన్ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి మిరప కంది ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలనిటాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశిస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని , విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులను సూచించారు. అదేవిధంగా పత్తి విత్తనం బోల్డ్ గార్డ్ 2 ప్యాకెట్ ధర 864/- రూపాయలు మాత్రమే కార్యక్రమంలో ఏఓ రాజశేఖర్ ఏఎస్ఐ వి. వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

దశాబ్దిదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందాం!

-జికేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కోన రాజశేఖర్

దేవరకద్ర,మే 31 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కొందామని తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్య దర్శి, జికేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కోన రాజశేఖర్ కోరారు. దేవరకద్రలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిదినోత్సవం సందర్భంగా ఆ రోజు జిల్లా,అన్ని మండల,గ్రామ కేంద్రాలలో కాంగ్రేస్ పార్టీ తరపున జాతీయజెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికసంఖ్యలో పాల్గొనాలని కోన రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి అధ్యక్షుడు గోపాల్, గోవర్దన్, ప్రేమ్‌కుమార్,భరత్,గద్మలి రాజేందర్,హన్మేశ్‌చారి, శ్రీనివాస్, అల్లికురుమయ్య,అల్లి రాజన్న,ఎర్రగొల్ల ఆంజనేయులు,పావన్న,ఎర్రగొల్ల గోపాల్, రామచంద్రయ్య, కురుమయ్య, అమర్‌గౌడ్, రామకృష్ణగౌడ్, ఒన్నడి రాజు,కావలి కృష్ణయ్య,నత్తి అంజనేయులు,గొల్లబాలయ్య, సత్యనారాయణ, సాకలి చంద్రయ్య,నరసింహ్మ,అమీర్‌పాష,మైబోల్, బాలయ్య,శంకరయ్య,హరిజన్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

రూ.2449 ధర పలికిన సోన

దేవరకద్ర,మే 31 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శుక్రవారం రైతులు 30 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2449 ధర పలికింది. అతి తక్కువగారూ.2349ధరపలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. నేడు సంగాల ఆలయంలో ఉత్సవాలు...

విత్తనాల కొనుగోలుపై విస్తృతంగా రైతులకు అవగాహన సదస్సులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల విస్తీర్ణ అధికారిణి గద్వాల సునిత

ఉప్పునుంతల, మే 31 ప్రభాతవార్త: నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని రైతులకు విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్టూరు, కంసానిపల్లి, మర్రిపల్లి, గట్టుకాడిపల్లి, ఉప్పునుంతల, పెనిమిళ్ళ తదితర గ్రామాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వానాకాలం దగ్గర పడుతుండడంతో రైతులు తొందర పడకుండా ఆదరా బాదరాగా ఎక్కడ పడితే అక్కడ విత్తనాలను కొనుగోలు చేయవద్దని రైతులను కోరుతున్నారు. మండలంలో గుర్తింపు పొందిన లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఎరువులు, మందులు విత్తనాలను కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి మోసగిస్తే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారులు మంజుల, భరత్‌కుమార్, రవి, వినోద్‌వర్మ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పరుగు పందెం పోటీలు

పాల్గొన్న ఫ్లైవాక్ సీనియర్ సిటిజన్స్

జడ్చర్ల, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, అథ్లెటిక్స్ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం సందర్భంగా ఫ్లైవాక్ అసోసియేషన్ జడ్చర్ల ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్‌కి 2కె వాకింగ్ కాంపిటిషన్, సమ్మర్ క్యాంపు అథ్లెటిక్స్ 50.మీ.100 మీ 400మీ. పరుగు పందెం పోటీలు ఘనంగా నిర్వహించారు. 23 మంది సీనియర్ సిటిజన్స్ చాలా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. మైదానంలోని వాకర్స్ కేరింతలు, చప్పట్లతో సీనియర్ సిటిజన్స్‌ను ఎంకరేజ్ చేశారు. జడ్చర్లలో మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. పోటీలలో గెలుపొందిన విజేతలకు జూన్ 2 ఆదివారం బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు.

షీ టీమ్స్ కార్యక్రమాలపై అవగాహన

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రజలకు షీ టీమ్స్ యొక్క కార్యకలాపాలపై గద్వాల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్స్ బృందం వారు మాట్లాడుతూ ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల ఆసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన, లేదా వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన, లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన, బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన , వారి వెంట పడిన వేదించి సతాయించిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712670312కి ఫిర్యాదు చేయాలని మీ పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని , మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు ఎక్కడైనా జరిగిన చో, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100కి కాల్ చేయాలని మహిళలు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగం రాదని తెలుఐనైనది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో చట్టరీత్యా చర్యలు తప్పవు అని వివరించడమైనది అలాగే ఈవ్-టీసింగ్ గురించి మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు,మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయడం అని తెలిపినారు.అదేవిధంగా ఎవరైనా బాలల చేతపనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని 18 సంవత్సరాలలోపు బాలబాలికలను

షీ టీమ్స్ గురించి వివరిస్తున్న షీ టీమ్స్ పోలీస్ బృందం సభ్యులు

పనిలో పెట్టుకోకుడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద విక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098కి సమాచారం అందించాలని ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్ 100కు కాల్ ,చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు,చిన్నపిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేవారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712670312 నంబర్‌కు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే షీ టీం పోలీసులు బాధిత మహిళకు అండగా నిలుస్తారని తెలిపారు.

దేవరకద్రలో ఘనంగా వాసవీ మాత పల్లకిసేవ

దేవరకద్ర,మే 31 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారంఅమ్మవారి పల్లకిసేవ కార్య క్రమాన్ని నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈపవిత్ర కార్యక్రమాన్నినిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తులు హరినామశ్మరణల మద్యఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అర్చకుడు హరిశంకరశర్మ అధ్వ ర్యంలో అమ్మవారికి ప్రత్యేకఅభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తుల కు దర్శనమిచ్చారు .బెల్లూరి వెంకటేశ్వరమ్మ బృందం అధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.

వాసవీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అలితా సహస్ర నామ పారాయణం కార్యక్రమాన్నికూడ నిర్వహించారు.పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేకఅభిషేక పూజనిర్వహించారు. మహా మంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీదేవి అమ్మవారికి వెండి మకరతోరణం అందజేత

●రూ.4లక్షలతో ప్రత్యేకంగా తయారి ●భక్తిని చాటుకొన్న కౌకుంట్ల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర,మే31 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలకేంద్రానికి చెందిన ఓ భక్తుడు శుక్రవారం లక్ష్మీదేవి అమ్మవారి పట్ల తనకున్న భక్తిని చాటుకొన్నారు. కౌకుంట్ల మండలకేంద్రానికి చెందిన భక్తుడు ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి పెబ్బేరు మండలం శ్రీరంగాపురంలోని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి కోసం దాదాపు 3 కిలోల వెండితో రూ.4లక్షలవిలువైన వెండి మకరతోరణాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు.అట్టి మకరతోరణాన్ని స్థానిక శ్రీ చెన్నకేశవస్వామి భజన మండలి సభ్యులతో కలసి శ్రీరంగాపురంకు వెళ్ళి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం అక్కడి దేవస్థానం పూజారులు,నిర్వహకులకు అందజే శారు.దీంతో వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యులను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి పూజారులు ఆశిర్వచనం పలికారు.అమ్మవారి తీర్థప్ర సాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల శ్రీ చెన్నకేశవస్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.లక్ష్మీదేవి అమ్మవారికి వెండి మకరతోరణం అందజేయడంతో వెంకటేశ్వర్‌రెడ్డిని కౌకుంట్ల గ్రామస్థులు అభినందించారు.

భజన మండలి సభ్యులతో కలసి మకరతోరణాన్ని తీసుకవస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను పరిశీలించిన సీఎంఓ

భూత్పూర్,మే 31,ప్రభాతవార్త: వేసవి సెలవుల అనంతరం మరో పదకొండు రోజుల్లో ఆరంభమయ్యే పాఠశాలల్లో జూన్ నెల 10వ తేదీలోగా మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి రవినాయక్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధిత అధికారులు ముందుండి శరవేగంగా పనులు జరిపిస్తున్నారు.ఈ క్రమంలో పాఠశాలల్లో పనుల నాణ్యతను,వాటి నిర్మాణాలను,ఏకరూప దుస్తుల్ని జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబలై జింగ్ ఆఫీసర్(సీఎంఓ) బాలు యాదవ్ ఆదివారం భూత్పూర్‌తో పాటు మండలంలోని కొత్తమొల్గరలలోని పాఠశాలల్ని సందర్శించి ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.పాఠశాలల్లో నీటి ట్యాంకులు,మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు.ఇదే విధంగా భూత్పూర్‌లో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి న ఏకరూప దుస్తుల నాణ్యతను సీఎంఓ పరిశీలించారు.సీఎంఓ బాలు యాదవ్ వెంట మండల

భూత్పూర్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఏకరూప దుస్తుల్ని పరిశీలిస్తున్న సీఎంఓ బాలు యాదవ్,సీఆర్‌పి ఇక్రమ్,టీఎల్ఎఫ్ఆర్‌పి సువర్ణ

సమాఖ్య అధ్యక్షురాలు, ఎపీఎం హైమవతి,జీహెచ్ఎం రంగయ్యతో పాటు సీఆర్‌పి ఇక్రమ్,మున్సిపాలిటీ టిఎల్ఎఫ్ఆర్‌పీ సువర్ణతదితరులున్నారు.

ఆశవర్కర్లకు ఎగ్జామ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలి : ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆశ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం ఏదైతే పరీక్ష నిర్వహించాలను కుంటుందో దానిని, ఉపసంహరించుకోని గత సమ్మె కాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం డిఎం అండ్ హెచ్ఓ శశికళ, ఏవో భద్ర ప్రసాద్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సడన్‌గా ఆశ వర్కర్ల పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం జరిగిందని ఈ నిర్ణయంను ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఆశవర్కర్ల యూనియన్‌తో చర్చలు జరిపి రాతపూర్వక ఒప్పందం చేస్తుందని జీతాలు పెంచుతామని ప్రతి నెల రెండవ తేదీల్లో వేతనాలు ఇస్తామని కనీసవేతనం 18 వేలు ఇవ్వాలని స్కీమి డబ్బులు ఆశాలతో తెలియారదాని 6 నెలలు ఏరియార్స్ ఇవ్వాలని,

జిల్లా వైద్యాధికారి శశికళ, కలెక్టరేట్ ఏవో వీరభద్రప్పలకు వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

పెన్షన్, ప్రమాద భీమా ఆరోగ్య బీమా, కల్పించాలని రెస్ట్‌రూములు ఏర్పాటు చేయాలని కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

టాస్క్ ఫోర్స్ టీమ్ అధికారి నాగేశ్వరరావు

అయిజ మే31 ప్రభాతవార్త : పట్టణంలోని సీడ్స్ దకాణాల యజమానులు రైతులకు నకిలీ సీడ్స్ విఖ్రించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలుకా టాస్క్ స్పోర్ట్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్‌తో కలిసి టాస్క్ ఫోర్స్ బృందం పట్టణంలోని సీడ్స్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి మిరప కంది ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలని టాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశించారు. రైతులకు నకిలీ

విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల కొనుగోలు చేసిన రైతులకు ఒరిజనల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అమర్నా తదితరులు పాల్గొన్నారు.

మరణించిన ఏఆర్ ఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించిన జిల్లా ఎస్పీ

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: జోగుళాంబ జిల్లా పరిధిలో పోలీస్ సాయుదదళ కార్యాలయంలో పనిచేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం చేత మరణించిన ఏఆర్ఎస్ఐ సురేష్ బాబు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ ఎనిమిది లక్షల రూపాయల భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సురేష్ బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సెలవుల్లోనే జరగాలి

-డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ వామన్‌కుమార్ డిమాండ్

భూత్పూర్,మే31,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియ, పదోన్నతులు ప్రభుత్వం ఈ సెలవుల్లోనే పూర్తి చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిలర్ వామన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులైన భార్యాభర్తలు వేరే వేరే జిల్లాల్లో పనిచేస్తుండడంతో మానసికంగా వేదనకు గురౌతున్నారని,తమ పిల్లల చదువుల్ని చూసుకోలేకపోతున్నారని ఆయన ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.డీఎస్సీ నిర్వహించనందున పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు మిగిలిపోయాయని,పీఎస్‌లలో పనిచేసే ఉపాధ్యాయుల్ని సర్దు బాటు చేస్తుండడంతో ప్రాథమిక విద్యకు అవరోధమేర్పడుతోందని పేర్కొన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పదో న్నతులు వెంటనే చేపట్టాలని కూడా ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ వారం పదిరోజుల్లో ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని వామన్‌కుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు.

కళ్యాణ వేదిక ప్రారంభోత్సవం

గద్వాల ప్రతినిధి మే31 ప్రభాతవార్త : గద్వాల మండలం సంగాల గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి మహోత్సవం ,చెట్టుకింది పార్వతమ్మ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంఘాల అయ్యప్పరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో విశేష లక్ష పుష్పార్చన, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోపూజ నిర్మల విసర్జన కార్యక్రమాలను నిర్వహించినట్లు అయన చెప్పారు. కళ్యాణ వేదిక ప్రవేశం, పంచామృతాభిషేకం, వాస్తుపూజ , వాస్తుహోమం, పవమాన హోమం,సుదర్వన యాగంతో సీతారాముల కళ్యాణం, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం వంటి కార్యక్రమాలు ఉంటాయని బిజెపి నాయకుడు అయ్యప్పు రెడ్డి వివరించారు.

మత్స్య, కల్లు గీతా, గొర్రెల పెంపకం సంఘాలకు ఎన్నికలు

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: జిల్లాలోని మత్స్యకారుల, గొర్రెల పెంపకం దారుల, కల్లుగీత కార్మికుల సహకార సంఘముల పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ రిజిస్టర్/రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ తెలంగాణ హైదరాబాద్ సూచనల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లాలోని రెండు మత్స్య సహకార సంఘాలు, రెండు గృహ నిర్మాణ సహకార సంఘాలు, ఒక గొర్రెల పెంపకం సహకార సంఘాలకు జూన్ 6వ తేదీ నుండి 28వ తేదీల మధ్యలో ఎన్నికలు నిర్వహించుటకు గాను సంబంధిత శాఖ/జిల్లా సహకార అధికారి ద్వారా రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ,తెలంగాణ,హైదరాబాద్‌కిప్రతిపాదనలు పంపవలసిందిగా తెలిపారు.

అసలు నిందితులను పట్టుకోకుండా కాలయాపన

●రాజకీయ ఒత్తిళ్లతనే అరెస్టు చేయలే..
●బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు

బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న బిసి సంఘం నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని సాయి మల్లికార్జున వైన్స్ దగ్గర జరిగిన సంఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ యాదవ్ కుటుంబాన్ని శుక్రవారం బిసి సంఘం నాయకులు పరామర్శించారు. అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి గ్రామంలో వాళ్ల కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ సందర్భంగా సంగెం సూర్యారావు మాట్లాడుతూ సంఘటన జరిగి నెల కావస్తున్నా ఇంతవరకు అసలు నిందితులను పట్టుకోకుండా కాలయాపన చేయడం మృతి చెందిన శ్రీకాంత్ యాదవ్ కుటుంబానికి తీరని వేదనను మిగిలిస్తున్నారని, ఎన్ని రాజకీయ ఒత్తిళ్లుఉన్న, ఇద్దరు నిందితులు వెనక రాజకీయ నాయకుల పాత్ర ఎంత ఉన్న చట్టం తన పని తాను చేసుకుపోవాలని లేని పక్షంలో నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించేంత వరకు బిసి సమాజ్ బాధిత కుటుంబం తరపున పోరాడుతుందన్నారు.జిల్లా పోలీస్ పెద్దలుఈ విషయంలో కలగజేసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని ఎడల ఇక్కడ జరిగిన ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి న్యాయం కొరకు పోరాడుతామన్నారు. చేతికొచ్చిన కొడుకు దూరమైతే వాళ్ల కుటుంబం పడే బాధ వర్ణణాతీతమని ఈ విషయంలో పోలీసులు, నాయకులు స్పందించి మిగతా నిందితులను పట్టుకొని శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌సాగర్, బిసి సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, పెద్దమందడి మాజీ ఎంపిపి దయాకర్, పెద్దమందడి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, కురుమూర్తి, మహేష్, శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు వహించాలి

చొక్కన్నపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓలు

వెల్దండ, మే 31 ప్రభాతవార్త: రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఏఈఓలు సురేష్, గణేష్‌లు తెలిపారు. మండలంలోని పెద్దాపూర్, చొక్కన్నపల్లి గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో విత్తన ప్యాకెట్లపై ప్రభుత్వ ముద్రను, ప్యాకింగ్ తేదీని చూసి కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే సమయంలో రసీదు పొందాలని, రసీదు పంట విక్రయించే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పచ్చిరొట్టే ఎరువులు సబ్సిడీపై ఎస్‌సీఎస్ ద్వారా సప్లై చేయబడుతుందని, జిలుగు, జనుము, పిల్లి పెసెరలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా భూసారాన్ని మెరుగుపర్చడంతో పాటు 40 శాతం నత్రజని స్థీరికరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

హరితహారానికి సిద్ధంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి

వెల్దండ, మే 31 ప్రభాతవార్త: గ్రామాల్లో వన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సంరక్షించుకొని హరితహారానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రం

అంకితభావం, బాధ్యతతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు

● అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల, మే31 ప్రభాతవార్త: ఉద్యోగులు బాధ్యతాయుతంగా, అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని యశోద ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు పదవీ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు ఉప్పునుంతల మండలంలో తొమ్మిది సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు చొరవ చూపే వారని ఆయన గుర్తు చేశారు. ఉప్పునుంతల మండలం అధికారులకు స్వర్గధామం అని ఇక్కడి ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతికాముకులని ఆయన అన్నారు. సుదీర్ఘకాలంగా ఎంపిడిఓగా పని చేసిన లక్ష్మణ్‌రావు సేవలు ప్రశంసనీయమన్నారు. మృదుస్వభావిగా మిగఁభాషిగా అందరి మన్ననలు పొందడము అభినందనీయం అన్నారు. రికార్డు స్థాయిలో ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తిచేసి జిల్లాలో ఉత్తమ ఎంపిడిఓగా మండలాన్ని ఉత్తమ మండలంగా అవార్డు పొందడం గర్వకారణమన్నారు. పంచాయతీరాజ్

పదవి విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

శాఖలో ఉద్యోగం చేయడం కత్తిమీద సాము లాంటిదని ఇలాంటి వృత్తిని తన చాకచక్యంతో ఎవరిని నొప్పించకుండా అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగిన వ్యక్తి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లక్ష్మణ్‌రావుపై ఎలాంటి ఫిర్యాదులు లేవని ఇది ఆయన పనితనానికి నిదర్శనం అన్నారు. ఉద్యోగులు బాధ్యతగా మెలిగి ప్రజా సమస్యల పట్ల స్పందించినప్పుడే వారికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందనడానికి లక్ష్మణ్‌రావు ఒక ఉదాహరణ అని ఆయన అందరికి స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాలరావు, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌జీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బాలునాయక్, వైస్ ఎంపిపి వెంకటేష్, తహసిల్దార్ శ్రీకాంత్, మండల పంచాయతీ అధికారి నారాయణ, అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, ఎస్ఐ లెనిన్, ఉపాధి హామీ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిడిఓలు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, తాజా, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధిహామీ సిబ్బంది, రెవెన్యూ, ఐకెపి, అన్ని శాఖల ఉద్యోగులు, బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపిడిఓ లక్ష్మణ్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎంపిపి

మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రొ॥ కోదండరాంను కలిసిన అలంపూర్ నియోజకవర్గ మలిదశ ఉద్యమకారులు

దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

ఇటిక్యాల, మే31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న ఆదివారం దశాబ్ది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహిస్తుండగా ముఖ్య అతిథిగా సోనియాగాంధి హాజరు కానున్నారు. నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా తెలంగాణ కోసం పోరాడి జైలుకెళ్లిన మలిదశ ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించనుంది. అందులో భాగంగా అలంపూర్ నియోజకవర్గంలో జేఏసి ఇచ్చిన ప్రతి పిలుపులో పోరాడిన మలిదశ ఉద్యమకారులు కేసులు నమోదై జైలుకెళ్లిన వారిని గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామానికి చెందిన గుమ్మ గోవర్ధన్ మానవపాడు మండలం చెన్నుపాడు గ్రామానికి చెందిన దుబ్బన్న, రాజోలి మండలం తూర్పు గార్లపాడు గ్రామానికి చెందిన నాగభూషణం, అలంపూర్ పట్టణానికి చెందిన తుమ్మల రవికుమార్, అయిజ మండలానికి చెందిన మల్లికార్జున్ ఉండగా వారికి ప్రొఫెసర్ కోదండరాం నుండి సమాచారం రాగా గురువారం హైదరాబాదులోని ఆయన కార్యాలయానికి మలిదశ ఉద్యమకారులు వెళ్లి కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనకోసం చేసిన పోరాటం ఆయనకు వివరించినట్లు మలిదశ ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్ తెలిపారు. రాష్ట్ర సాధన కోసం జేఏసి ఇచ్చిన పిలుపులో రైలురోకో, రాస్తారోకో, రహదారుల దిగ్బంధం, వంటావార్పు, సకల జనుల సమ్మె, నిరాహార దీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టి ఆ సమయంలో కేసులు నమోదై జైలుకెళ్లిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించినట్లు సమాచారం.

హైదరాబాద్‌లో ప్రొఫెసర్ కోదండరాం సార్‌ను కలిసిన మలిదశ ఉద్యమకారులు

అందులో భాగంగా అలం పూర్ నియోజకవర్గానికి చెందిన మలిదశ ఉద్యమకారులైన గుమ్మ గోవర్ధన్,దుబ్బన్న, నాగభూషణం, తుమ్మల రవికుమార్, మల్లికార్జున్‌లు ఉద్యమ సమయంలో ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్ వంటి నేతలు ఉన్న జైలులో ఉండగా మేము కూడా వారివెంట జైలుకెళ్లిన వారిలో ఉన్నామని గుమ్మగోవర్ధన్ తెలిపారు. వీరేకాక ప్రతి మండలంలో ముఖ్యమైన నాయకులు, ప్రజలు సైతం జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపులో భాగస్వాములైన వారు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్ మాట్లాడుతూ గురువారం నాడు ప్రొఫెసర్ కోదండరాం నుండి మాకు సమాచారం రాగా హైదరాబాద్ వెళ్లి ఆయనను కలిసి ఉద్యమతీరు, జైలుకెళ్లిన తీరు, కేసుల వంటి అంశాలు చేసిన పోరాటాల వంటి అంశాలపై వివరించామని జూన్ 2 ఆదివారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సోనియాగాంధీ హాజరు కానున్నారని అలాగే ప్రభుత్వం మలిదశ ఉద్యమకారులను ప్రత్యేకంగా ఉత్సవాలకు ఆహ్వానిస్తుండగా శనివారం నాటికి ప్రభుత్వ పరంగా సమాచారం అందిస్తామని చెప్పినట్లు గుమ్మ గోవర్ధన్ తెలిపారు. ఆహ్వానం రాగానే దశాబ్ది ఉత్సవాలకు హాజరవుతామని ఇటిక్యాల మండల మలిదశ ఉద్యమకారుడు గుమ్మగోవర్ధన్ ప్రభాతవార్తకు వివరించారు.

బొంకూర్ గోపాల్‌రెడ్డి మృతి

గోపాల్‌రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అలంపూర్ మే 31 ప్రభాతవార్త: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంకూర్ గోపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఉదయం మృతి చెందారు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజేయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గోపాల్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం ఎమ్మెల్సీ చల్లా మాట్లాడుతూ.గోపాల్‌రెడ్డి అకాల మరణం తీరని లోటన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మంచి వ్యక్తి గోపాల్‌రెడ్డి అని కొనియాడారు.ఎమ్మెల్యే విజేయుడు మాట్లాడుతూ తన గెలుపు కొసం నీతి నిబద్ధతతో క్రియాశీలకంగా పని చేశారని కొనియాడారు. చల్లా వెంకట్రామిరెడ్డి నాయకత్వానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకులు గోపాల్‌రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదే విధంగా గోపాల్ రెడ్డి కుటుంబ స్థానిక నాయకులు గజేందర్‌రెడ్డి, భరతరెడ్డి, బెక్కం భాస్కర్‌రెడ్డి,కిశోర్, పుల్లూరు రఘురెడ్డి,రవిగౌడ్, పరామర్శించారు. అనంతరం గోపాల్‌రెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు పాల్గొన్నారు .

ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం

ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మాగనూరు, మే31 ప్రభాతవార్త: మాగనూరు మండల కేంద్రంలో ఉన్నటు వంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వారి సిబ్బందితో మాగనూరు కేంద్రంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రజల దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. నేను నా జీవితంలో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఎప్పుడు ఉపయోగించనని లేదా తిననని ప్రతిజ్ఞ చేస్తున్నానని నా కుటుంబ సభ్యులు నా స్నేహితులు పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకూడదని నేను ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రజల దగ్గర పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి కలిగే అనారోగ్య పరిస్థితులను వాళ్లకి పూర్తి గా వివరించడం జరిగింది. అదే విధంగా పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి పర్యావరణ రక్షణకు కూడా సహకరించాలని డాక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వారి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించండి

రికార్డులను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

పాన్‌గల్, మే31 ప్రభాతవార్త: మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కిశోర బాలికలకు పౌష్టికాహారం విధిగా అందించాలని సూపర్వైజర్ షాహీన్ బేగం అన్నారు .శుక్రవారం మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల రికార్డులను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు పౌష్టికాహారంతో పాటు గుడ్లు బాలామృతం పంపిణీ చేయాలన్నారు. రికార్డులను ఎప్పటిక ప్పుడు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి దారి సమాజం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుంది

● సిపిఎం తెలంగాణ కార్యదర్శి జాన్ వెస్లీ

గద్వాల ప్రతినిధి మే 31 ప్రతినిధి: ఈ భూప్రపంచం పై పెట్టుబడి దారి సమాజం ఉన్నంత కాలం ఎర్రజెండా తన పోరాటాలను అణగారిన వర్గాల పక్షాన పోరాడేందుకు ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గత 2 రోజులుగా జరుగుతున్న సిపిఎం రాజకీయ శిక్షణా తరగతుల ముగింపుకు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూ ప్రపంచంపై పెట్టుబడి దారీ వ్యవస్థ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి పీడిత ప్రజలను దోపిడి చేస్తూనే ఉంటుందని, అలా దోపిడీకి, పీడనకు అణచివేతకు, గురవుతున్న జాతుల గురించి పోరాడేందుకు ఎర్ర జెండా రూపంలో సిపిఎం అగ్ర భాగాన ఉంటుందని,అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారి సమాజం తిరోగమనంలో ఉందని, పెట్టుబడిదారి విధానంఅమలులో ఉన్న దేశాలలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు, పెరిగిపోయాయని, ఆయా దేశాలు తీవ్ర ఆర్థిక మాం ద్యంతో ఉన్న నేటి దేశాలు సైతం వారు దాస్ క్యాపిటల్‌ని అనుకరిస్తున్నారని అన్నారు. పెట్టుబడుదారి సమాజం ఏన్నటికి సమానతను సాధించలేదని అసమానతలు పెంపొందించడమే, దాని ప్రధాన ఉద్దేశ మన్నారు. సిపిఎం కు ఓట్లు, సీట్లు ప్రధాన అంశాలు కావని, పీడితుల పక్షాన చట్ట సభలలో వాణి వినిపించేందుకు ఒక మార్గం మాత్రమే అన్నారు. చట్ట బద్ధ రాజ్యాంగ బద్ధ పదవులు తమకు కొలమానాలు కాదని, దోపిడి, పీడన లేని సమాజం తమ అంతిమ లక్ష్యమని అన్నారు. 75 ఏళ్ల

శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి జాన్ వెస్లీ

స్వతంత్ర భారతం ఇంకా మౌలిక వసతుల గురించి హామీల ఇచ్చే దౌర్భాగ్య స్థితిలో ఉండటానికి పాలకుల నయాఉదారవాద విధానాలే కారణం అన్నారు.దేశ రాజకీయాలు వ్యక్తుల చేతులలో నుండి కార్పోరేట్ కంపెనీల చేతులలోకి వెళ్లిందని, రాజకీయ కార్పోరేటికరణ జరిగి భార ప్రజాస్వామ్య వ్యవస్థకే హని జరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడాలని కోరారు. సంపదను కేంద్రీకృతం చేసి దేశాభివృద్ధిని వెనక్కి నెట్టేస్తున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా దేశ సమగ్ర అభివృద్ధికి సిపిఎం చేసే పోరాటాలకు ప్రజలుఅండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యంవి రమణ, జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి, జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, పరంజ్యోతి, వివి నరసింహ, మద్దిలేటి,ఉప్పేర్ నరసింహ, ఏ.నర్మద, ఈదన్న, మండల కార్యదర్శులు బి.నరసింహ,ఆంజనేయులు, గంగన్న, విజయ్‌కుమార్, ఈశ్వర్, మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ప్రమాదకరం

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

బిజినేవల్లి, మే 31 ప్రభాతవార్త : సమాజంలోని పౌరులందరూ బాధ్యతతో పొగాకు ఉత్పత్తులను నిషేధించాలని డా. మాధురి అన్నారు. పాలెం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. డా. మాధురి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం అత్యంత ప్రమాదకరమని, సిగరెట్, బీడీ, హుక్కా, గుట్కా, ఖైనీ, జర్దా ఇలా ఏ రూపంలో పొగాకు వినియోగించినా చాలా ప్రమాదకరం. సిగరెట్ ద్వారా వచ్చే నికొటిన్‌తో పాటు చాలా ప్రమాదకర రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి డిఎన్ఎను బంధించి కణాల అసాధారణ పెరుగుదలకు దారితీస్తాయని అన్నారు. దానివల్లనే ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తోంది. గుట్కాలు, పొగాకు దవడల పక్కన, పెదవుల కింద ఉంచటం వల్ల నోటి, గొంతు, ఉదరభాగ క్యాన్సర్లు వస్తాయి. పొగాకు ఉత్పత్తులేవీ వినియోగించరాదన్నారు. పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. డా. సాయిరాం గౌడ్ మాట్లాడుతూ పొగాకు వాడటం చాలా ప్రమాదకరమని దీనివాడట వలన గుండె జబ్బులు పక్షవాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ మూత్ర పిండాల జబ్బులు,నోటి క్యాన్సర్ స్వా సంబంధ వ్యాధులు, క్షయ వ్యాధులు, అంధత్వము, అధిక రక్తపోటు, మధుమేహము పెరుగుదల పుచ్చుపండ్లు చిగుళ్ల వ్యాధులు మొదలైనవి వస్తాయని వివరించారు. గర్భవతులు పొగాకు వాడినట్లయితే పిల్లలు తక్కువ బరువుతో పుడతారు. లేదా మృత శిశువు జన్మిస్తారని హెచ్చరించారు. సమాజంలోని పౌరులందరూ బాధ్యతతో పొగాకు ఉత్పత్తులను నిషేధించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది ఎంపిహెచ్ఓ బాదం రాజేశ్వర్, సిహెచ్ఓ లీలావతి, ఎంపిహెచ్ఎస్ సుజాత సుకుమార్‌రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్ పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోగాకును వ్యతిరేకిద్దాం..ఆరోగ్యంగా జీవిద్దాం!

పాన్‌గల్ మే,31 ప్రభాతవార్త: ప్రపంచ పోగాకు వ్యతిరేక దిన్యోత్సవాన్ని శుక్రవారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హెల్త్ అసిస్టెంట్ రామ్ చందర్ పోగాకు వలన సోకే క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు పోగాకు సిగెరెట్ పాన్ మసాలా గుట్కాలతో ఆరోగ్యానికి హానికరమని పొగాకును నిర్మూలించి ఆరోగ్యలను కాపాడుకోవాలని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మిడ్జిల్, మే 31 ప్రభాతవార్త: మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా తెమడ, టిబి పరీక్షలు నిర్వహించారు. క్యాంప్‌కు ఎక్స్‌రే 130 మంది, తెమడ 30 మందికి పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శివకాంత్ మాట్లాడుతూ పొగాకు తాగడం వలన ఊపిరితిత్తులు చెడిపోవడం టిబి, నోటి క్యాన్సర్ తదితర రోగాలు దరిచేరి పాడవుతాయని తెలిపారు. అందరితో కలిసి పాన్‌పరాకులు, సిగరెట్లు, గోవాలు వాడవద్దని వాడనీయమని ప్రతిజ్ఞ చేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైర్ మరియమ్మ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఓపి స్టాంపులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలోని భాగ్యనగర్ కాలనీలో మైనార్టీ సోదరులు నిర్వహించిన కందూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే దర్గాలో చిస్తీ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ యేడాది వర్షాలు బాగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి అందరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం మైనార్టీ సోదరులు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ఎండీ.నజీర్, ఖాజాబాబా, కరుణ కర్‌రెడ్డి, కోటయ్య, ఇంద్రారెడ్డి, వెంకటయ్య, నరసింహ, వెంకటయ్య,

ఖాజా,రఫి, జబ్బార్, ఖాజా, కాంగ్రెస్ నాయకులు తదితరలు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తున్న అధికారులు

చిన్నచింతకుంట, మే 31 ప్రభాతవార్త : మండలంలోని పలు పర్టిలైజర్ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ స్పెషల్ టీం అధికారులు ప్రశాంత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టరిత్యా చర్యలు తప్పవని డీలర్‌లకు హెచ్చరించారు. డీలర్స్ తప్పనిసరిగా రైతులకు విక్రయించిన విత్తనాల రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రైతు వారిగా రిజిస్టర్‌లో పొందు పరచాలని సూచించారు. సీడ్, ఫర్టిలైజర్ స్టాక్ వివరాలు స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్‌లు రోజువారిగా నమోదు చేయాలని, రైతులు, వ్యవసాయ శాఖ అధీకృత డీలర్స్ నుండి మాత్రమే విత్తనాలు కొనాలని సూచించారు. లూజుగా సంచిలో విత్తనాలను అదేవిధంగా గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితిలో కొనరాదని రైతులకు సూచించారు. రశీదు విత్తన ప్యాకింగ్ బ్యాగ్‌లను తప్పనిసరిగా పంటకాలం ముగిసేవరకు రైతులు భద్రపరుకోవాలన్నారు. తగినంత వర్షపాతం పడినప్పుడే విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించారు.

అమరుల త్యాగం మరవద్దు

సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్

ఇటిక్యాల, మే31 ప్రభాతవార్త : తెలంగాణ సాధించడంలో ఎంతోమంది ప్రాణాలు వదులుకున్నారో వారి త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఎందరో త్యాగఫలంగా తెలంగాణ మొదటి దశ తెలంగాణ ఉద్యమం మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు చాలా మంది తమ ప్రాణాలను అర్పించారని డా. ప్రేమ్ కుమార్ వివరించారు. ఈ భూమి ఉన్నంత వరకు వారి చరిత్ర ఉంటుందని అందుకే అమరవీరుల కుటుంబాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వందలాది మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణ, ఏ ఒక్క కుటుంబం చేతిలోనూ బందీ కాకూడదని,ఏ ఒక్క పార్టీ చేతిలో బందీ కారాదని స్వేచ్ఛ,స్వాతంత్ర్యం, పేద, మధ్య తరగతి నిమ్నవర్గాల సామా జిక తెలంగాణ అని ప్రజలు సామాజిక తెలంగాణ కోరుకుంటున్నారని ప్రజలకు మంచిచేసే ప్రభుత్వాలు ఉంటేనే వారి జీవితాలు బాగుప డతాయి ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టినకేసులను ఎత్తే యాలని తెలంగాణ సమాజంలో అమరవీరుల కుటుంబాలకు సముచిత స్థానం కల్పించాలని నీళ్లు, నిధులు నియామకాలే లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా పాలన సాగించాలని తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు డా. ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులను పరామర్శించిన బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు

శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులు పరామర్శిస్తున్న దృశ్యం

అడ్డాకుల, మే 31 ప్రభాతవార్త: గత నెల 24న మల్లికార్జున వైస్సు యజమాన్యం దాడి కారణంగా మరణించిన శ్రీకాంత్ యాదవ్ తల్లి దండ్రులను శుక్రవారం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామం వారి స్వగృహానికి వెళ్లి బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యప్రకాష్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు సాగర్, సీనియర్ జర్నలిస్టు రమణ, సత్యం సాగర్, శ్రీకాంత్ యాదవ్, తల్లిదండ్రులను కలిసి పరామర్శించి ధైర్యం కల్పించారు. మిగిలిన ఇద్దరు నిందితులను శివ శంకర్ రఘుపతిరెడ్డి దొరకకుండా పోవడం దీని వెనుక రాజకీయ నాయకుల కోసం ఉన్నట్లు తెలుస్తుందని దయచేసి పోలీసులు త్వరగా ఆ ఇద్దరి నిందితులను పట్టుకొని రిమాండ్‌కు పంపాలని లేని ఎడల బిసి సమాజ్ ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆ ఇద్దరి నిందితులకు శిక్షపడే వరకు శ్రీకాంత్‌యాదవ్ తల్లిదండ్రులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

లింగాల, మే31 ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ తమ విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు జడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి వారి ఎదుగుదలకు కృషి చేయాలి

వనపర్తి ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కలిగే విధంగా ఎదగనిస్తే ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే తయారవుతారనీ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం శుక్రవారం వనపర్తి జిల్లాలోని రాజపేట ఈదుల బాయి తండాలో ఉపాధి హామీ కూలీలకు బేటి బదావో బేటి పడావో కార్యక్రమం పై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఆడ పిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందనీ పేర్కొన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు,బాల కార్మికులు, ఎవరైనా చిన్న వయసులోని పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తే 1098,మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయంలో నైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్ర

కొల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

చైర్మన్‌గా నియామక పత్రం అందుకున్న మేకల రమ్య నాగరాజు

మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

కొల్లాపూర్, మే 31 ప్రభాతవార్త : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు సభ్యులు మేకల రమ్య నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు ఎన్నికల అధికారి శ్రీనివాస్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉండగా మొత్తం కాంగ్రెస్ పక్షం వార్డు సభ్యులు 15 మంది హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. కో ఆప్షన్ సభ్యులుగా ఉన్న స్థానిక శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఎన్నికల్లో పాల్గొన్నారు. మొత్తం కాంగ్రెస్ అనుకూల సభ్యుల సంఖ్య 17కు చేరుకోవడం జరిగింది. కాగా ప్రతిపక్ష బిఆర్ఎస్ వార్డు సభ్యులు మాత్రం గైర్హాజరు కావడం జరిగింది. దీంతో సభ్యులందరూ ఏకగ్రీవంగా మేకల రమ్య నాగరాజును ప్రతిపాదించడంతో చైర్మన్ ఎన్నిక పూర్తయింది. అనంతరం చైర్మన్‌గా ఎన్నికైన రమ్య మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మారుస్తానని చైర్మన్ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ రెండవ చైర్మన్‌గా ఆమె ఎన్నిక కావడం జరిగింది. గతనెల క్రితం టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ చైర్మన్‌గా కొనసాగడం జరిగింది. మెజార్టీ సభ్యుల అవిశ్వాస తీర్మాణంతో రాపోలు విజయలక్ష్మి పదవి కోల్పోవడం జరిగింది. కౌన్సిలర్ సభ్యులు మాట్లాడుతూ నూతనచైర్మన్ ఆధ్వర్యంలో పట్టణఅభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

కష్టపడి పనిచేస్తేనే సార్థకత

వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సభలో కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త : జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా పదవి విరమణ చెందుతున్న బి. వెంకటేశ్వర్లు జిల్లాలో పని చేసిన కాలంలో మంచి సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో కాళికాంబ కళ్యాణ మండపంలో జిల్లా పంచాయతీ అధికారిగా పదవి విరమణ చేస్తున్న వెంకటేశ్వర్లుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డివిజనల్ పంచాయతీ అధికారిగా,జిల్లా పంచాయతీ అధికారిగా పది సంవత్సరాలు పూర్తి చేశారని,పంచాయతీరాజ్ శాఖలో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజలకు సేవలందించారని అభినందించారు. ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగంలో నిరంతరం కష్టపడి పని చేసినప్పుడే సార్థకత ఉంటుందని అన్నారు.డిపిఓగా వేసవిలో మంచినీటి ఎద్దడిపై ఆయన అందించిన సేవలను కలెక్టర్ గుర్తు చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను జిల్లా కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తాం

మిడ్జిల్, మే 31 ప్రభాతవార్త : వర్షాకాలం చర్యల్లో ఎరువుల దుకాణంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్‌లో రద్దు చేస్తామని స్టార్ స్పోర్ట్స్ అధికారి ఇస్రా తూ సుల్తానా ఫర్టిలైజర్ షాప్ యజమానులకు హెచ్చరించారు. మిడ్జిల్ మండలంలో శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దుకాణాలలో రికార్డులను విత్తనాల నిల్వలను బిల్లు రసీదులను పరిశీలించారు. రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ తదితర ఫర్టిలైజర్ లలో దుకాణాల్లో దాడులు నిర్వహించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రసీదులు పొంది పంట వచ్చే వరకు రసీదులను భద్రంగా ఉంచుకోవాలని రైతులను కోరారు. గ్రామాలలో నకిలీ విత్తనాలు వికటించడానికి వస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు తెలిపారు. రైతులు ఎరువుల దుకాణంలో లూజు ఉన్న సంచులను కొనుగోలు చేయకుండా లేబుల్ ఉన్న ఎరువులను కొనుగోలు చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలోఏఈఓ సాయికృష్ణ,కానిస్టేబుల్స్ పర్వతాచారి, సుల్తాన్ పాల్గొన్నారు.

బాధితురాలికి కుట్టుమిషన్ నేర్చుకోవడానికి 10,000 రూపాయలు అందజేసిన ఎస్పీ

గద్వాల ప్రతినిధి మే 31 ప్రభాతవార్త: పోక్సో కేసు బాధితురాలికి కుట్టుమిషన్ నేర్చుకోవడానికి భరోసా తక్షణ సహాయనిధి క్రింద 10,000 రూపాయలు చెక్కును జిల్లా ఎస్పీ రితిరాజు శుక్రవారం అందజేశారు. జిల్లాలో పోక్సో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ సైకలాజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బరోసా కేంద్రము బాదితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. పోక్సో అత్యాచార కేసులలో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తోందని అలాగే భరోసా ఇబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘీక, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా బాధిత సహాయనిధి క్రింద 5 నుండి 10 వేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన ఒక పోక్సో కేసులో ఉన్న బాధితురాలికి వారి యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బాధితుల తక్షణ సహాయనిధి కింద కుట్టుమిషన్ నేర్చుకోవడానికి 10000 వేల రూపాయలు భరోసా సిబ్బంది ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. బాధిత మహిళలు భరోసా కేంద్రము కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వతహగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

41 ఏళ్లుగా ప్రజా మన్ననలు పొందారు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో 41 సంవత్సరాలు పని చేసిన తహసిల్దార్ బి. బాలాజీరావు ప్రజల మన్ననలు పొందారని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ తహసిల్దార్ బి. బాలాజీరావుకు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్‌లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డిఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ శంకర్‌లు మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, కలెక్టరేట్ సిబ్బంది బాలాజీరావు దంపతులను ఘనంగా సన్మానించారు.

100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేలా

మన్ననూరులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు

- చెంచులక్ష్మి మ్యూజియం పూర్తి స్థాయి హంగులతో పునరద్ధరిస్తాం
- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

అచ్చంపేట, మే 31 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. మ్యూజియంలో ఉన్న మరమ్మత్తులు చేపటేట ందుకు ప్రణాళికలు తయారు చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి యంత్రాలు ప్లాన్ చేయడం లేదని, చెంచు మహిళలు తెలుపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మన్ననూరులో ఐటీడీఎ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితో పాటు పూర్తి స్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరద్దరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు ఉండాలని సూచించారు. ఐటీడీఎ కార్యాలయానికి పూర్తి స్థాయి అధికారులను నియమించేలా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజా ప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్‌కు పలు సమస్యలను వివరించారు. ఐటీడీఎ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ భద్రాచలం ఐటీడీఎ మాదిరిగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక చెంచు నిరుద్యోగులకు సుమారు 100 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని, శ్రీశైలం జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్స్ కోసం కలెక్టర్‌కు, ఇన్‌చార్జి పీఓ ఇప్పటికే ప్రతిపాదినలు పంపారని, అందుకు సంబంధించి స్థల సేకరణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచులక్ష్మి టూరిజం హోటల్లో ట్రైబల్ మ్యూజియాన్ని పూర్తి హంగులతో పునరుద్దరణ చర్యలు చేపడుతున్నామని, మ్యూజియంతో పాటు పర్యాటలకు మరింత ఆహ్లాదకరంగా ఉండేలా సాయంత్రం వేళల్లో ఒక ప్రత్యేక షోగా ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఎ ఇన్‌చార్జి పీఓ రోహిత్‌గోపిడి, డీటీడీఓ కమలాకర్‌రెడ్డి, ఐటీడీఏఓ జాఫర్, జిసిసి మేనేజర్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ డీఈ వెంకటేశ్వర సింగ్, తహసీల్దార్ సరిత తదితరులు ఉన్నారు.

కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి పర్యటిస్తున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

●జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మక్తల్, మే 31 ప్రభాతవార్త : రాబోయే వానాకాలం 2024కు గాను నారాయణపేట జిల్లాకు జీలుగ విత్తనాలు 1700 క్వింటాళ్లు కేటాయించబడినాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆగ్రో రైతుసేవా కేంద్రాలు (ఏఆర్ఎస్), పిఏసిఎస్‌ల ద్వారా 31.05.2024 వరకు 999.60 క్వింటాళ్ల విత్తనాలు 60% సబ్సిడిపై (55,77,768 రూపాయల సబ్సిడి) 1776 మంది రైతులకు ఇప్పటివరు సరఫరా చేయడం జరిగింది. మిగిలిన 700.4 క్వింటాళ్ళ విత్తనాలు వచ్చే వారంలోపల రైతులకు సరఫరా చేయబడతాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కొంతమేర పడినప్పటికి ఇంకా పూర్తిస్థాయిలో నేల ఉష్ణోగ్రతలు తగ్గ లేదు. ఇంకనూ నేల ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల పైబడే ఉన్నవి. జీలుగ విత్తనాలు వేయడానికి నేల ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల కన్నా తగ్గవలసి ఉన్నది. కావున రైతులు తొందర పడకుండా నేల ఉష్ణోగ్రతలు తగ్గిన తర్వాతనే విత్తుకోవాలని తెలిపారు. లేనిపో జీలుగ మొలక శాతం తగ్గుతుంది. తద్వారా రైతులు నష్టపోవలసి వస్తుందని అన్నారు. జిల్లాలో రాబోయే వానాకాలం 2024లో 1,85,000 ఎకరాలలో ప్రత్తి పంట సాగవుతుందన్న అంచనాలతో 3,70,000 ప్రత్తి విత్తన ప్యాకెట్లు అవసరం కాగా జిల్లాలో ఇప్పటికే 3,82,741 ప్యాకెట్లు 245 విత్తన దుకాణాలలో రైతులకు అందుబాటులో ఉంచడమైనదని తెలిపారు. ఇప్పటికీ రైతులు 1,31,355 ప్రత్తి ప్యాకెట్లు కొనుగోలు చేశారు. ఇంకనూ జిల్లాలో 2,51,386 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. అన్ని పత్తి హైబ్రిడ్ రకాలు నారాయణపేట జిల్లా నేలలకు అనుకూలమైనవి, జిఏసి సిఫారసు చేయబడి, బి.జి 2 సాంకేతికతతో రూపొందించబడ్డ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. దాదాపుగా అన్ని రకాల పత్తి హైబ్రిడ్‌ల దిగుబడి ఇంచుమించుగా ఒకేలా ఉంటుందన్నారు. తేలికపాటి నేలలో 50 మి.మీ. బరువు నేలల్లో 70 మి.మీ. వర్షపాతం పడి నమోదు అయినప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవలసి ఉన్నది. లేనిచో సరిగా మొలకెత్తవు. తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. విత్తన కొనుగోలులో రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల నుండి తగిన రశీదును పొంది మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. పంట వేసిన తర్వాత విత్తన సంచులను, బిల్లులను పంటకాలం పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, లూజు విత్తనాలు, ప్యాకింగ్ లేనివి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదన్నారు. నకిలీ విత్తనాల అమ్మకపు సమాచారం ఉన్నచో సంబంధిత వ్యవసాయ అధికారికి తప్పక తెలియజేసి అక్రమ నకిలీ విత్తనాల విక్రయదారులను పట్టించడంలో తగిన సహకారం తప్పక అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తహసిల్దార్ ఎస్సై, వ్యవసాయ అధికారితో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నామని, ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే పిడి యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నకిలీ, లూజ్ విత్తనాల విక్రయానికి సంబంధించి జిల్లాలో 5 కేసులు నమోదు చేశామని, 1000 కిలోల లూజ్ విత్తనాలు పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆయుర్వేదం క్లినిక్‌పై ఆయుష్ అధికారుల తనిఖీ

క్లినిక్‌ను సీజ్ చేసిన వైద్యాధికారులు
షాంపుల్స్‌ను సేకరించిన అధికారులు
అనుమతులు వచ్చేవరకు మందులు అమ్మొద్దు
రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జోన్ 2 డాక్టర్ హేమలత
అనుమతులు వచ్చేవరకు ఎవరు రావొద్దని ఆయుర్వేద డాక్టర్ విజ్ఞప్తి

షాంపుల్స్ కోసం మందులను సేకరిస్తున్న అధికారులు

క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

కొత్తకోట మే 31 ప్రభాతవార్త: గత వారం పది రోజుల నుండి కొత్తకోటలో హల్ చల్ అవుతున్న సాయిరాం ఆయుర్వేదం క్లినిక్ మూతపడింది. ఎలాంటి అనుమతి పత్రాలు డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా రోగులకు వైద్యం చేస్తున్న రాములు పై వైద్యాధికారులు సీరియస్ అయ్యారు. ఇంట్లో తయారుచేసిన మందుల ద్వారా ఎలాంటి రోగమైన నయం అవుతుందని భావించిన రాములు వైద్యం ఇరు రాష్ట్రాల నలుమూలల నుండి రోగులు పరుగులు తీశారు. ఇటీవల ఓ వ్యక్తికి మోకాళ్ళ నొప్పులు తగ్గాయని ఓ విడియో చేసి వాట్సాప్, పేస్ బుక్‌లో ట్రోల్ చేశాడు.అధికాస్త వైరల్‌గా మారడంతో క్లినిక్ దగ్గరకు రోగులు బారులు తీరారు. ఈ విషయంపై వనపర్తి జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేసి క్లినిక్‌ను సీజ్ చేవారు. జిల్లా అధికారుల ఫిర్యాదు మేరకు ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ జోన్2 డాక్టర్ హేమలత క్లినిక్ ను పరిశీలించి ఆయుర్వేదం మందులను పరీక్షలు చేయడానికి షాంపుల్స్‌ను సేకరించారు. ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చే వరకు సీజ్ చేరిన క్లినిక్ చెత్తను తెరవద్దు వైద్యం చేయోద్దు అని హెచ్చారించారు.

వైద్యం కోసం బారులు తిరిన రోగులు: ఆయుర్వేదం మందులతో మోకాళ్ళ నొప్పులు నయం అవుతాయని వచ్చిన వీడియో ఉమ్మడి రాష్ట్రాలకు పాకింది మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారో రోగులు ఆయుర్వేదం వైద్యుడు రాములు ఇంటికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. హైదరాబాద్ , కరీంనగర్, ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. క్లినిక్ సీజ్ చేయడం గమనించిన రోగులు ఆయుష్ వైద్యాకారులకు దండం పెట్టి అడ్డుకున్నారు. దయ చేసి మాకు మందులు ఇప్పించండి మోకాల నొప్పులతో చస్తున్నాం అని చాలా రోగులు అధికారులకు మెరపెట్టుకున్నారు. దగ్గర్లో ఉన్న ఆయుష్మాన్ హాస్పిటల్‌కు వెళ్ళండి అక్కడ చూపించుకోండి అని ఉచిత సలహాలు ఇచ్చి అక్కడ నుండి వైద్యాధికారులు జారుకున్నారు.

వైద్యం కోసం ఎవరు రావొద్దు : ఆయుర్వేదం వైద్యుడు రాములు

వైద్యం కోసం ఇరు రాష్ట్రాల నలుమూలల నుండి వచ్చేవారు దయచేసి రావొద్దని ప్రభుత్వం నుండి పూర్తి అనుమతులు వచ్చే వరకు రాకుడదని ఆయుర్వేదం వైద్యుడు రాములు విజ్ఞప్తి చేశారు. దైవ చింతనలో నాకు ఉన్న పరిజ్ఞానంతో అన్ని రోగాలకు మందులు చేస్తున్నాని తెలిపారు. నాకు ప్రభుత్వం నుండి పూర్తి అనుమతులు వచ్చేవరకు ఎవరికి వైద్యం చేయనని తెలిపారు. నన్ను నమ్మి చాలా ప్రాంతాల ప్రజలు వస్తున్నారని ఇక్కడికి వచ్చి ఇబ్బందులు పడొద్దని తెలిపారు.ఎవరు వచ్చిన వైద్యం చేయడం కుదరదని తేల్చి చెప్పారు. కొందరు నాపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేశారని వారిని దేవునికే వదిలేస్తున్న అని అన్నారు.

మోకాళ్ళ నొప్పులతో ఉన్న రోగులతో మాట్లాడుతున్న ఆయుష్ అధికారులు

పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు సన్మానం

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 31 ప్రభాతవార్త : పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన ఉమెన్ పిఎస్ ఎస్సై మొహ్మద్ అజీజుల్లా, బాలానగర్,ఏఎస్సై శ్రీనివాసులు, ఎఆర్ హెడ్‌క్వార్టర్స్ ఎఆర్ఎస్సై సాదిక్, టూటౌన్ పిఎస్ హెచ్‌సి 1438 ప్రతాప్‌రెడ్డిలను ఎస్పీ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. శుక్రవారంతో తమ సర్వీస్‌ను ముగించుకుని పదవి విరమణ పొందారు. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోసంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా వట్టం రతన్‌కుమార్ గుప్తా పెళ్లిరోజు వేడుకలు

మక్తల్, మే 31 ప్రభాతవార్త : పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వట్టం రతన్‌కుమార్ 18వ పెళ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ అధ్యక్షుడు అంబదాస్‌రావు అధ్యక్షతన స్థానిక పడమటి ఆంజనేస్వామి దేవాలయం దగ్గర వట్టం అనూష రతన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 500ల మందికి అన్నదానం చేశారు. సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వట్టం అనూష, వట్టం రతన్‌కుమార్ పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పల్లకిసేవ, రథోత్సవం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ కొత్త శ్రీనివాస్‌గుప్త, వట్టం చంద్రశేఖర్ గుప్త, వట్టం వెంకటేష్, బోరోశెట్టి భాస్కర్, పొర్ల వెంకటేష్, అనుగొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పాలుట్ల బాలరాజ్, సెక్రెటరీ కల్వాల కిశోర్, కోశాధికారి శ్రీనివాస్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ పాలుట్ల సుష్మ, సెక్రెటరీ కల్వల ప్రసన్న, వట్టం అనూష, వట్టం లావణ్య, వట్టం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

రైతులకు బిల్లులు తప్పనిసరి ఇవ్వాలి
జడ్చర్లలో తనిఖీలు నిర్వహించిన సీపీలు ఆదిరెడ్డి, నాగార్జున్‌గౌడ్

జడ్చర్ల, మే 31 ప్రభాతవార్త : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జడ్చర్ల సిఐలు ఆదిరెడ్డి నాగార్జునగౌడ్ హెచ్చరించారు. జడ్చర్ల పట్టణంలో సీడ్స్ దుకాణాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని డీలర్లకు సూచించారు. ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని, గడువు ముగిసిన లైసెన్స్‌లను వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. లూజ్ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇటీవల జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్‌లో నిషేధిత బిటి త్రీ పత్తి విత్తనాలు పట్టుబడడంతో అధికారులు తనిఖీలు విస్తృతం చేశారు. మండల పరిధిలో ఎక్కడైనా నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం అందితే వెంటనే తెలియపరచాలని సూచించారు.

గ్లోబల్ పీస్ హ్యూమన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్‌గా ఆరీఫుద్దిన్

కల్వకుర్తి, మే 31 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రాంతానికి విద్యార్థి, ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ ఆరీఫుద్దిన్ గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. గత 10 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, హ్యూమన్ రైట్స్, కన్స్యూమర్ రైట్స్, సమాచార హక్కు, రక్తదాన శిబిరాలు, యువజన, మహిళా సంక్షేమ అభివృద్ధి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ బాధ్యతలను అందించారు. ఈ సందర్భంగా ఆరీఫుద్దిన్ మాట్లాడుతూతనకు ఇచ్చినబాధ్యతను సక్రమంగా నెరవేరుస్తామని, ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడంలో తన వంతు పాత్ర పోషిస్తానని, తననియామకానికి సహకరించిన యూనివర్సిటీ,సామాజిక సేవా కార్యక్రమాలను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

బడిబాట అమలు ప్రణాళికపై సమీక్ష

బిజినేపల్లి, మే 31 ప్రభాతవార్త: బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడడం మండలాధికారులుగా అందరిపై బాధ్యతగా ఉందని తహసిల్దార్ శ్రీరాములు అన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై శుక్రవారం సమీక్ష స